క్లుప్తంగా

వాకతిప్పలో రెవెన్యూ సదస్సు



రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్న అధికారులు

కొత్తపల్లి: మండలంలోని వాకతిప్ప గ్రామ సచివాలయం వద్ద శుక్రవారం తహసీల్దార్ చిన్నారావు ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. భూ సంబంధిత సమస్యలపై రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని తహసీల్దార్ సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

మరిడమ్మకు బంగారు, వెండి పుష్పాలతో పూజ



బంగారు, వెండి పుష్పాలతో పూజలు అందుకుంటున్న అమ్మవారు

పెద్దాపురం: కోరిన కోర్కెలు తీర్చే ఇలవేల్పుగా పేరొందిన మరిడమ్మ అమ్మవారికి ప్రీతికరమైన శుక్రవారం బంగారు, వెండి పుష్పాలతో పాటు పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ట్రస్టీ చింతపల్లి బ్రహ్మాజీ, ఆలయ అసిస్టెంట్ కమిషనర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో అమ్మవారి ప్రత్యేక అభిషేకాలు, చండీహోమంతో పాటు బంగారు పుష్పాలతో పూజలు చేయగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

చెడు వ్యసనాలు వీడాలి



సీఐ కృష్ణభగవాన్ ఆధ్వర్యంలో సాగుతున్న ర్యాలీ

సామర్లకోట: యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సీఐ ఎ.కృష్ణ భగవాన్ పిలుపు నిచ్చారు. శుక్రవారం సాయంత్రం స్థానిక స్టేషన్ సెంటర్‌లో ఆటో డ్రైవర్లతో కలిసి ర్యాలీ నిర్వహించారు. సంక్రాంతి సందర్భంగా అందరూ సంప్రదాయ కార్యక్రమాలపై దృష్టి పెట్టాలన్నారు. కోడి పందేలు, జూదం, అసాంఘిక నృత్యాల వంటి కార్యక్రమాలకు దూరంగా ఉండాలన్నారు. అటువంటి కార్యక్రమాలు ఎక్కడ నిర్వహించినా వెంటనే సమాచారం ఇవ్వాలని పిలుపునిచ్చారు. సంక్రాంతిని పురస్కరించుకుని ఆటల పోటీలను ఏర్పాటు చేసుకోవాలని పిలుపు నిచ్చారు. అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే చట్ట పరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

పనులు త్వరితగతిన పూర్తి చేయాలి



అభివృద్ధి పనులపై వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఓఎస్‌డీ మధుసూదన్

కొత్తపల్లి: గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఓఎస్‌డీ మధుసూదన్ ఆదేశించారు. గొల్లప్రోలు పట్టణం, మండల పరిధిలోని గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. రూ.72 లక్షలతో చేపటిన తాటిపర్తి నుంచి గొల్లప్రోలుకు నీటి సరఫరా పనులపై సమీక్షించారు. జనాభా ప్రాతిపదికన అందించేందుకు ఎంత నీరు అవసరం, ఎంత సప్లై అవుతోంది అనే వివరాలను డీఈ గంగరాజు, ఏఈ ప్రభాకర్‌ను అడిగి తెలుసుకున్నారు.

జిల్లా సైన్సు ఫెయిర్‌లో విద్యార్థుల ప్రతిభ



తమన్నా, వందన

సామర్లకోట: జిల్లా స్థాయిలో శుక్రవారం నిర్వహించిన సైన్సు ఫెయిర్‌లో స్థానిక జెడ్పీ బాలికోన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థినులు తమన్నా, వందనలు ప్రథమ బహుమతులు సాధించినట్లు పాఠశాల హెచ్ఎం యు.మీనామాధురి తెలిపారు. ఇటీవల మండల, జిల్లా స్థాయిల్లో ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి సైన్సు ఫైయిర్‌కు ఎంపిక అయ్యారని హెచ్ఎం తెలిపారు. విద్యార్థులను, వారికి శిక్షణ ఇచ్చిన సైన్సు టీచర్‌ను ఎంపీఓలు వై.శివరామకృష్ణయ్య, పి.పుల్లయ్య, హెచ్ఎం అభినందించారు.

మోతాదుకు మించితే ముప్పు

- అధికంగా ఎరువులు, పురుగు మందులు వాడితే పంటలకు నష్టం
- అధికారుల సూచనలు, సలహాలు పాటిస్తే మంచి ఫలితాలు
- నియోజకవర్గంలో 12 వేల హెక్టార్లలో రబీ వరిసాగు

కొత్తపల్లి: పంటల సాగులో ఎరువులు, పురుగు మందులను అధిక మోతాదులో వినియోగించడం వల్ల నేల కాలుష్య జరిగి భూములు నిస్సారంగా మారుతున్నాయి. పంట ఉత్పత్తులపై రసాయనాల ప్రభావం పెరగడంతో కొత్త రకం తెగుళ్లు పుట్టుకొస్తున్నాయి. ఎరువులు, పురుగు మందులు అధికంగా వాడి పండించిన ఆహార ఉత్పత్తులను తింటే అనారోగ్య సమస్యలు వస్తాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. మందులు వాడకం పెరిగిపోవడం వల్ల రైతులకు అన్నివిధాలా నష్టం చేకూర్చే ప్రతికూల పరిస్థితులు ఎదురవుతున్నాయి. అన్నదాతలు సేంద్రియ ఎరువుల వినియోగం పెంచడంతో పాటు భూసార పరీక్షలకు అనుగుణంగా ఎరువులు వినియోగిస్తే ఆశించిన దిగుబడులు సాధ్యమవుతాయని వ్యవసాయ నిపుణులు పేర్కొంటున్నారు.

రబీ సాగుకు రెడీ

పిఠాపురం నియోజకవర్గంలో రైతులు రబీ సాగుకు సిద్ధమయ్యారు. ఈ ఏడాది నియోజకవర్గంలో 12 వేల హెక్టార్లలో రైతులు రబీ వరిసాగు చేస్తున్నారు. కొత్తపల్లి మండలంలో 6150 మంది రైతులు 10154 ఎకరాల్లో పంటలు సాగు చేస్తున్నారు. ప్రస్తుతం రబీ వరిసాగు పనుల్లో రైతులు నిమగ్నమయ్యారు. అన్నిచోట్ల వ్యవసాయ పనులు ఊపందుకోవడంతో ఎరువులు, పురుగు మందులు వినియోగంపై రైతులు దృష్టి సారిస్తున్నారు. ఈ నేపథ్యంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు.



పంటకు ఎరువులు వేస్తున్న రైతు

లైను ఊడ్పులకు ప్రాధాన్యం

రైతులు ఎక్కువగా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కూలీలు ఊడ్చే లైన్ ఊడ్పు (తాడు ఊడ్పు)లకు ప్రాధాన్యం ఇస్తున్నారు. నియోజకవర్గంలో 40 శాతం మంది రైతులు ఈ విధానంలోనే ఊడ్పులు చేపట్టారు. బీహార్, బెంగాల్, మహారాష్ట్రతో పాటు మన రాష్ట్రంలోని నెల్లూరు, గుంటూరు జిల్లాల నుంచి అధిక సంఖ్యలో కూలీలు వ్యవసాయ పనుల కోసం ఇక్కడకు వలస వస్తున్నారు.

తక్కువ ఖర్చుతో..

ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కూలీలు వ్యవసాయ పనులు చేయడం వలన రైతులకు కూలీల ఖర్చు కొంత వరకూ ఆదా అవుతోంది. పనిభారం కూడా తగ్గుతోంది. 16 నుంచి 20 రోజుల వ్యవధిలో వేసిన నారుమడులను ఆకు తీసుకుని వారే ఊడ్పు అప్పగిస్తున్నారు.

సేంద్రియ ఎరువులతో మేలు



రైతులు భూసార పరీక్షల ఆధారంగానే పంటల సాగులో ఎరువులు వినియోగించాలి. ఎరువుల వాడకం అధికమైతే భూమి నిస్సారంగా మారుతుంది. రైతులు సేంద్రియ ఎరువులు వినియోగంపై దృష్టి సారించాలి. సేంద్రియ ఎరువులతో భూసారం పెరిగి ఆశించిన దిగుబడులు వస్తాయి. రైతులు పంటల సాగులో అధికారుల సలహాలు, సూచనలు తప్పనిసరిగా పాటించాలి.

– కె.సత్యనారాయణ, మండల వ్యవసాయ అధికారి, గొల్లప్రోలు

రైతులకు అవగాహన కల్పిస్తున్నాం



రైతులకు పంటల సాగుపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నాం. గ్రామాల్లో ప్రత్యేక అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి రైతులకు ఎరువుల వినియోగంపై సూచనలు, సలహాలు ఇస్తున్నాం. రైతులు ప్రకృతి సాగు, సేంద్రియ ఎరువులు వినియోగంపై దృష్టి సారించాలి.

– గౌతం, గ్రామ వ్యవసాయ సహాయకుడు, ఇసుకపల్లి

మేనరిక వివాహాలపై అవగాహన



యండపల్లిలో కళాజాత ద్వారా అవగాహన కల్పిస్తున్న దృశ్యం

కొత్తపల్లి: మండలంలోని యండపల్లి రామలయం వద్ద శుక్రవారం కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో మేనరిక వివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. బాల్య వివాహాలు, మేనరిక వివాహాల వలన కలిగే అనర్థాలపై కళాజాతా ద్వారా అవగాహన కల్పించారు. గ్రామాల్లో బాల్యవివాహాలు జరిగితే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ వైద్యాధికారి సుష్మ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాల్లో కళాజాతాల ద్వారా ప్రజలకు బాల్య వివాహాలపై అవగాహన కల్పిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

ఆహార గోదాముల ప్రారంభం

సామర్లకోట: స్థానిక రాజీవ్ గృహకల్ప ఎదురుగా గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో రూ.10.03 కోట్లతో 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో నిర్మించిన ఆహార ధాన్యాల గోదాములను రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖల మంత్రి కె.అచ్చెన్నాయుడు శుక్రవారం ప్రారంభించారు. విస్తరణ, శిక్షణ కేంద్రంలో సుమారు 4 ఎకరాల విస్తీర్ణంలో వీటిని నిర్మించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఆహార ధాన్యాలు నిల్వ చేయడానికి రాష్ట్రంలో 20 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోదాములు అవసరమని అన్నారు. తమ శాఖ ద్వారా 8 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోదాములున్నాయని, ప్రైవేటు వ్యక్తుల నుంచి 4 లక్షల మెట్రిక్ టన్నుల గోదాములను లీజుకు తీసుకున్నామని వివరించారు. మరో 8 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోదాములు నిర్మించాల్సి ఉందన్నారు. మార్కెట్ కమిటీల్లో ఖాళీగా ఉన్న స్థలాల్లో గోదాములు నిర్మిస్తామని తెలిపారు. కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో రోడ్ల మరమ్మతులు జరగడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవడంతో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు. అయితే, సంక్రాంతి సమయంలో ఎటువంటి పథకాలూ అమలు చేయడం లేదని మంత్రి చెప్పారు. సభకు అధ్యక్షత వహించిన ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప మాట్లాడుతూ, వ్యవసాయ శాఖకు భవనం కావాలని విజ్ఞప్తి చేయగా మంత్రి సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వనమాడి కొండబాబు, వరుపుల సత్యప్రభ, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, కొడా చైర్మన్ తుమ్మల బాబు, గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ వెంకటేశ్వరరావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఎండీ సురేష్‌బాబు, మున్సిపల్ కమిషనర్ ఎ.శ్రీవిద్య, కౌన్సిలర్ రెడ్డి లోవకుమారి తదితరులు పాల్గొన్నారు.



సామర్లకోటలో నిర్మించిన గోదాములను ప్రారంభించిన మంత్రి అచ్చెన్నాయుడు తదితరులు

సమస్యలు పరిష్కరించాలి

సామర్లకోట: గత 20 ఏళ్లగా విద్యుత్‌శాఖలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని తూర్పు, కాకినాడ జిల్లాల విద్యుత్తు కాంట్రాక్టు కార్మికుల సంఘ చైర్మన్ వీసం వీరనాగు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం సామర్లకోట వచ్చిన మంత్రి అచ్చెనాయుడుకు ఆయన వినతి పత్రం అందజేశారు.

జూదాలు ఆడితే కఠిన చర్యలు

కొత్తపల్లి: సంక్రాంతిని పురస్కరించుకుని గ్రామాల్లో ఎవరైనా జూదాలు ఆడితే కఠిన చర్యలు తీసుకుంటామని పిఠాపురం సీఐ శ్రీనివాస్ హెచ్చరించారు. మండలంలోని కొమరగిరిలో శక్రవారం పేకాట, గుండాట, కోడి పందేలు వంటి జూదాల నివారణపై ఎస్సై వెంకటేష్ ఆధ్వర్యంలో యువతకు అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం జిల్లా పరిషత్ పాఠశాల క్రీడా మైదానంలో క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సంక్రాంతి పండుగను ప్రతిఒక్కరూ కుటుంబ సభ్యులతో కలసి ఆనందంగా జరుపుకోవాలన్నారు. యువత సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామాల్లో కోడి పందేలు, గుండాట, పేకాట, క్రికెట్ బెట్టింగ్, ఇతర జూదాలు ఆడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



కొమరగిరిలో క్రికెట్ టోర్నీ ప్రారంభిస్తున్న సీఐ శ్రీనివాస్

సావిత్రీబాయి స్ఫూర్తితో మహిళలు ఉద్యమించాలి

పెద్దాపురం: సావిత్రిబాయి పూలేను ప్రతి మహిళ ఆదర్శంగా తీసుకుని విద్య, రక్షణ కోసం ఉద్యమించాలని ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి రమణి అన్నారు. సావిత్రిబాయి 193వ జయంతిని పురస్కరించుకుని స్థానిక వరహాలయ్యపేట అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం సావిత్రిబాయి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు టీఎల్ పద్మావతి అధ్యక్షతన జరిగిన సభలో రమణి మాట్లాడుతూ మహిళల చదువుల కోసం సావిత్రీబాయి ఎంతో కృషి చేశారన్నారు. మహిళలపై పెరుగుతున్న వేధింపులు, అరాచకాల నేపథ్యంలో వారి రక్షణకై ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సావిత్రి, చంటమ్మ, సత్యవేణి తదితరులు పాల్గొన్నారు.

సావిత్రీబాయికి నివాళులు

సామర్లకోట: స్థానిక బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్‌లో సావిత్రీబాయి పూలే జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం తోట కూర సాయి రామకృష్ణ అధ్యక్షతన ఆమెకు నివాళులర్పించారు. అనంతరం పని చేస్తున్న మహిళా ఉపాధ్యాయులను సత్కరించారు. కార్యక్రమంలో హైస్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

అలాగే వీకే రాయపురం యూపీ స్కూల్‌లో హెచ్ఎం వీజీవీ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో సావిత్రీబాయి చిత్రపటానికి నివాళులు అర్పించారు.



సావిత్రీబాయి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మహిళలు

కత్తితో దాడి చేసిన ఇద్దరు వ్యక్తుల అరెస్టు

కొత్తపల్లి: కత్తితో దాడి చేసి చంపుతామని బెదిరించిన ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు పిఠాపురం పోలీసులు శుక్రవారం తెలిపారు. వివరాల్లోకి వెళితే.. పిఠాపురం మండలం లక్ష్మీనరసాపురం గ్రామానికి చెందిన బొలిశెట్టి వెంకటరమణ రైల్వే గేటు సమీపంలోని అన్నపూర్ణ థియేటర్ నుంచి గురువారం మధ్యాహ్నం సమయంలో నడిచి వస్తుండగా పిఠాపురం రథాలపేటకు చెందిన పూడి గంగాధర్, మంగితుర్తి గ్రామానికి చెందిన డెక్కల ఆనంద్ మోటర్ సైకిల్ పై వచ్చి కత్తితో బెదిరించారు. వెంకటరమణ మెడలో ఉన్న గోల్డ్ చైన్ లాక్కుని పరారయ్యారు. దీనిపై బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో శుక్రవారం నిందితులను అరెస్ట్ చేశారు. వారి గోల్డ్ చైన్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. నిందితులను పిఠాపురం కోర్టులో హాజరుపరిచినట్లు తెలిపారు.

బాలల హక్కులపై అవగాహన అవసరం

ఐసీడీఎస్ సీడీపీఓ ఉష

సామర్లకోట: బాలల హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఐసీడీఎస్ సీడీపీఓ జి.ఉష అన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక మండల ప్రజాపరిషత్తు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. నేటి సమాజంలో బాలల పట్ల వివక్షత, తీవ్ర రూపందాల్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. బాల్య వివాహాలు, బాలలపై వేధింపులు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. కిశోర బాలికా వికాసం కార్యక్రమంపై విద్యా శాఖ, వైద్య శాఖ సిబ్బంది, మహిళా సంఘాల ప్రతినిధులు అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఏఓ బి.సతీష్‌బాబు, చైల్డ్ వెల్ఫేర్ అధికారి కె.శ్రీనివాసరావు, ఎంఈఓలు వై.శివరామకృష్ణయ్య, పి.పుల్లయ్య, ఏపీఓ సీహెచ్ జగదీశ్వరీ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు ఉమాదేవి, నిర్మలా కుమారి, ఎ.మంగ, జి.వీరలక్ష్మి, మహమ్మద్ సుల్తాన్ బీబీ తదిరతులు పాల్గొన్నారు.



అవగాహన సదస్సు హాజరైన వివిధ శాఖల సిబ్బంది

నేడు ప్రారంభోత్సవాలు

సామర్లకోట: మున్సిపాలిటీ పరిధిలో నీలమ్మ చెరువు గట్టుపై ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్, స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం అవుతాయని ఆయా శాఖల అధికారులు తెలిపారు. నీలమ్మ చెరువు గట్టుపై వాకర్లకు అనువుగా ఉండడానికి జిమ్ ఏర్పాటు చేసినట్టు మున్సిపల్ కమిషనర్ ఎ.శ్రీవిద్య తెలిపారు. దీనిని ఎమ్మెల్యే చినరాజప్ప ప్రారంభిస్తారని చెప్పారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న బోజన పథకాన్ని సైతం ఆయన ప్రారంభిస్తారని ప్రిన్సిపాల్ లీలాశ్రీదేవి తెలిపారు.

న్యాయవాదుల రక్షణ చట్టం చేయాలి

- ఐలూ జిల్లా అధ్యక్షుడు మేడపాటి ధర్మారెడ్డి
- క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న న్యాయవాదులు

కాకినాడ లీగల్: తరుచూ న్యాయవాదులపై జరుగుతున్న దాడులను అరికట్టడానికి, న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తీసుకురావాలని ఆలిండియా లాయర్స్ యూనియన్(ఐలూ) జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మేడపాటి ధర్మారెడ్డి అన్నారు. కాకినాడ బార్ అసోసియేషన్‌లో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్, జనరల్ సెక్రటరీలు ముత్తింటి విశ్వేశ్వర రావు, చెక్కా శ్రీనివాస్, బార్ కౌన్సిల్ సభ్యుడు నరహరిశెట్టి రవికృష్ణ, ఐలు జిల్లా అధ్యక్షుడు మేడపాటి ధర్మారెడ్డి, కాకినాడ అధ్యక్షుడు పి.రామచంద్రరాజు, సీనియర్ న్యాయవాదులు ఎం.మోహన్ మురళీ, పేపకాయల రామకృష్ణ ఆలిండియా లాయర్స్ యూనియన్ క్యాలెండర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐలు నాయకులు మేడపాటి ధర్మారెడ్డి, పి.రామచంద్రరాజు, కె.నాగజ్యోతి మాట్లాడుతూ అనంతపురం త్రీ టౌన్ సీఐ తమ పరిధిని దాటి సివిల్ వివాదంలో జోక్యం చేసుకుని న్యాయవాది వీవీ శేషాద్రి వివరణను పట్టించుకోకుండా దురుసుగా ప్రవర్తించడంతో సదరు న్యాయవాది ఒత్తిడికి గురై గుండెపోటుతో చనిపోవడం విచారకరమన్నారు. దేశవ్యాప్తంగా అత్యధిక సభ్యత్వంతో ఉన్న న్యాయవాదుల సమస్యలతో పాటు ప్రజల సమస్యల కోసం కూడా పోరాడుతోందన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుతూ ప్రజల పౌరహక్కుల కోసం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కెవీ ప్రతాప్‌కుమార్, పెంకే శ్రీదేవి, ధనుంజయ్, శివ, టి.రమాదేవి, దమయంతి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్‌కు ఎస్పీ పరామర్శ



లోవరాజు ఆరోగ్య స్థితిని అడిగి తెలుసుకుంటున్న ఎస్పీ విక్రాంత్ పాటిల్

కాకినాడ క్రైం: గంజాయి తరలిస్తున్న నిందితులను పట్టుకోవడంలో ప్రాణాలకు తెగించి పోరాడి, వారి కారుతో ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడిన కిర్లంపూడి కానిస్టేబుల్ ఆర్.లోవరాజును ఎస్పీ విక్రాంత్ పాటిల్ పరామర్శించారు. శుక్రవారం కాకినాడలోని ఓ కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న లోవరాజును కలిసి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. వైద్యులతో మాట్లాడి కానిస్టేబుల్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆసుపత్రి యాజమాన్యాన్ని కోరారు.

రైల్వే టైమ్ టేబుల్

సామర్లకోట మీదుగా విజయవాడ వైపు వెళ్లు రైళ్లు

రైలు నెంబరు	ఎక్కడ నుంచి ఎక్కడకు	సర్వీసు	రాక	పోక
20805	విశాఖపట్నం - న్యూఢిల్లీ	ప్రతిరోజు	00-08	00-10
12703	హౌరా - సికింద్రాబాద్	ప్రతి రోజు	00-44	00-45
11020	భువనేశ్వర్-బెంగళూరు	ప్రతిరోజు	00-54	00-55
17220	విశాఖపట్నం-మచిలీపట్నం	ప్రతిరోజు	01-04	01-05
12552	కామాఖ్య - బెంగళూరు	శుక్ర	01-08	01-10
22883	పూరి - బెంగళూరు	శని	01-23	01-25
22707	విశాఖపట్నం-తిరుపతి	మంగళ, శుక్ర, ఆది	01-23	01-25
18519	విశాఖ-లోకమాన్యతిలక్	ప్రతి రోజు	01-43	01-45
22859	పూరి - చెన్నై సెంట్రల్	సోమ	03-13	03-15
22825	షాలిమార్-చెన్నై సెంట్రల్	బుధ	03-44	03-35
17258	కాకినాడ-విజయవాడ	ప్రతి రోజు	04-33	04-35
12755	కాకినాడ-భావనగర్	గురు	05-53	05-55
17481	బిలాస్‌పూర్-తిరుపతి	బుధ,ఆది	05-49	05-50
17479	పూరి - తిరుపతి	బుధ, ఆది	05-49	05-50
22851	సంత్రాగచ్చి-మంగుళూరు	శుక్ర	06-13	06-15
18045	షాలిమార్-హైదరాబాద్	ప్రతి రోజు	06-33	06-35
17206	కాకినాడ-సాయినగర్‌షిర్డి	సోమ, బుధ, శని	06-24	06-25
22701	విశాఖపట్నం-విజయవాడ	గురు, ఆది	07-48	07-50
12773	షాలిమార్-సికింద్రాబాద్	గురు	08-03	08-05
12805	విశాఖ-లింగంపల్లి	ప్రతి రోజు	08-44	08-45
17221	కాకినాడ-లోకమాన్యతిలక్	బుధ, శని	09-23	09-25
17240	విశాఖ-గుంటూరు	ప్రతీ రోజు	09-59	10-00
22807	సంత్రగాచి-చెన్నై	బుధ, శని	09-43	09-45
22841	సంత్రాగచ్చి-తాంబరం	మంగళ	09-44	09-45
18567	విశాఖ-కొల్లాం	గురు	09-44	09-45
12803	విశాఖ-నిజాముద్దీన్	సోమ,శుక్ర	10-18	10-20
18503	విశాఖ-సాయినగర్	గురు	10-38	10=40
12835	హటియా-బెంగుళూరు	మంగళ,బుధ	11-03	11-05
12376	జసిదీహ్-తాంబరం	గురు	11-04	11-05
18637	హటియా-బెంగళూరు	ఆది	11-04	11-05
22837	హటియ-ఎర్నాకులం	మంగళ	11-04	11-05
18111	టాటానగర్-బెంగళూరు	శుక్ర	11-04	11-05
13351	ధన్‌బాధ్-అలప్పుజ	ప్రతి రోజు	11-29	11-30
12863	హౌరా-బెంగుళూరు	ప్రతి రోజు	14-44	14-45
17644	కాకినాడ-పుదుచ్చేరి	ప్రతి రోజు	14-53	14-55
18047	షాలిమార్-వాస్కోడాగామా	మంగళ,బుధ,శుక్ర,ఆది	14-59	15-00
12717	విశాఖ-విజయవాడ	ప్రతి రోజు	15-14	15-15
17250	కాకినాడ-తిరుపతి	ప్రతి రోజు	15-28	15-30
18463	భువనేశ్వర్-బెంగుళూరు	ప్రతి రోజు	15-43	15-45
17488	విశాఖపట్నం-కడప	ప్రతి రోజు	16-39	16-40
12845	భువనేశ్వర్-బెంగళూరు	ఆది	16-29	16-30
12660	షాలిమార్-నాగర్‌కోయిల్	గురు	16-28	16-30
12839	హౌరా-చెన్నై సెంట్రల్	ప్రతి రోజు	16-29	16-30
17210	కాకినాడ-బెంగుళూరు	ప్రతి రోజు	17-38	17-40
15906	డిబ్రూఘర్-కన్యాకుమారి	సోమ	17-54	17-55
17015	భువనేశ్వర్-సికింద్రాబాద్	ప్రతి రోజు	19-03	19-05
12737	కాకినాడ-లింగంపల్లి	ప్రతిరోజు	19-33	19-35
12727	విశాఖ-హైదరాబాద్	ప్రతి రోజు	19-53	19-55
20803	విశాఖ- గాంధీధాం	గురు	20-23	20-25
20819	పూరి- ఓఖా	ఆది	20-23	20-25
12861	విశాఖ-కాచిగూడ	ప్రతి రోజు	20-59	21-00
22801	విశాఖ- చెన్నై	శుక్ర	21-18	21-20
12783	విశాఖ-సికింద్రాబాద్	ఆది	21-18	21-20
22869	విశాఖ-చెన్నై	సోమ	21-18	21-20
12898	భువనేశ్వర్-పుదుచ్చేరి	మంగళ	21-18	21-20
22879	భువనేశ్వర్-తిరుపతి	శని	21-38	21-40
22871	భువనేశ్వర్-తిరుపతి	ఆది	21-38	21-40
17244	రాయగడ-గుంటూరు	ప్రతి రోజు	22-39	22-40
18189	టాటానగర్-ఎర్నాకుళం	గురు,ఆది	22-33	22-35
12739	విశాఖ-సికింద్రాబాద్	ప్రతి రోజు	22-54	22-55